తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
9 ఆగస్టు 2025
పేజీలు : 08

# 13న చలో ఘట్కేసర్

- ఘట్కేసర్ గురుకుల్ పాఠశాల ప్రాంగణంలో పెంఛన్ల దార్ల మహా గర్జన సభకు తరలిరండి.
- వికలాంగుల కాలనీల్లో పెన్షన్ దారుల సమావేశం



**ఘట్కేసర్, ఆగస్టు 8 (జనంసాక్షి) :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల కేంద్రంలో ఆసరా పెన్షన్ దారుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. వికలాంగులకు రూ 6వేలకు పెంచాలని అలాగే వృద్దులు ,వితంతువులు ఒంటరి మహిళలు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 2వేల నుంచి రూ 4వేలు,4వేల నుంచి 6వేలకు, తీర్వ వైకల్యం వారికి 15 వేలకు పెంచాలన్న డిమాండ్తో మందకృష్ణ మాదిగ నడుపుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.అందులో భాగంగా ఈనెల 13న ఘట్కేసర్ మండల కేంద్రంలోని గురుకుల్ పాఠశాల ప్రాంగణంలో జరిగే చేయూత పెన్షన్ దారుల సభకు తరలిరావాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో మేడ్చల్ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కేశపాగా రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, వికలాంగుల నాయకులు మొక్క ఉపేందర్, గడ్డం అంజయ్య, ఇప్పల బాలనర్సయ్య, రాగం పద్మ, సంధ్య, కె. బాలమని, కే సంతోష, భూతం అరుణ, తోక నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ శ్రీధర్ వర్మ

- వర్షంలో ఇరుక్కుపోయిన మహిళను కాపాడిన సాహస పోలీస్
- శ్రీధర్ కృషికి సోషల్ మీడియాలో ప్రశంసల వెల్లువ

**హైద్రాబాద్ , ఆగస్టు 8 (జనం సాక్షి):** ఇటీవల హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేస్తున్న వర్షాలు నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. నిన్న రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి నయనిక అనే మహిళ రోడ్ నెంబర్ భారీ వరద లో ఇరుక్కుపోయింది. తన కుటుంబ సభ్యులకు ,మిత్రులకు సమాచారం ఇచ్చినప్పటికి అమె ను చేరుకోవడం సాధ్యం కాలేదు. ఆస్ట్రేలియా లో ఎంబీఏ చదువుతున్న రామంతపూర్ కి చెందిన నయనిక అనే మహిళ ఇటీవల కాలంలో రామంతపూర్ లో నివాసం ఉంటున్న తన తల్లి తండ్రులకు వద్దకు వచ్చింది. మిత్రులను కలవడానికి అమె బంజరాహిల్స్ వెళ్ళి అటునుండి ఇంటికి బయలు దేరుతున్న సమయంలో అనుకోకుండా కురిసిన భారీ వర్షానికి అక్కడె నిలిచిపోయింది. దీంతో చేసేది లేక స్థానికంగా ఉన్న బస్టాండ్ లో వెయిట్ చేసినా ఎవరికి సమాచారం ఇచ్చిన ఉపయోగం లేకుండా పోయింది. దీంతో అటుగా వస్తున్న డ్యూటీ ముగించుకుని వస్తున్న పోలీసులకు ఆమె తారస పడడంతో వెంటనే జీపులోంచి దిగి వెళ్ళిన శ్రీధర్ అనే ఐఎస్ బి హెడ్ కానిస్టేబుల్ భారీ వరదలో సాహసం చేసి నయనికను కాపాడాడు. నీటి ఫోబియో కలిగిన నయనిక ను రామంత పూర్ లో న తన నివాసానికి సేఫ్ గా చేర్చారు. అంతటి భారీ వరదలోనూ ధైర్యంగా వెళ్ళీ నయనిక ను కాపాడిన శ్రీధర్ వర్మ పట్ల అమె తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియ చేశారు. అటు పోలిసు ఉన్నాతాధికారులు సైతం శ్రీధర్ చర్యను కోనియాడారు.



# పౌర్ణమి సందర్భంగా అల్పాహార పంపిణీ

**అల్వాల్, ఆగస్టు 8(జనంసాక్షి):** మేడ్చల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, అజయ్ గార్గ్ సహకారంతో అల్వాల్ లోతుకుంట గణపతి దేవాలయం వద్ద బాటసారులకు అల్పాహారం పంపిణీ చేశారు. ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా సామాజిక సేవ నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈరోజు రాఖీ పౌర్ణమి పండుగ ఉండడంతో, ఈసారి ఒకరోజు ముందుగానే అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో బాలసుధన్, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్, నాగ్, సిమర్జిత్ సింగ్, డింపుల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



### హిందూ ఉత్సవ సమితి అభివృద్ధికి

# అందరి సహకారంతో కృషి

- హిందూ ఉత్సవసమితి నూతన అధ్యక్ష కార్యదర్శులు
- ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల నర్సింలు

**తాండూరు అగస్టు 8(జనంసాక్షి) :** హిందూ ఉత్సవ సమితి అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని హిందూ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా తాండూరు హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులుగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, అధ్యక్షురాలుగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, ప్రధాన కార్యదర్శిగా ఐదో సారి మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కోశాధికారిగా రొంపల్లి సంతోష్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో సమితి సభ్యులు, హిందూ సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**బొంరాస్ పేట, ఆగస్టు 8 (జనం సాక్షి):** మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు తుంకిమెట్ల గ్రామానికి చెందిన మల్లేష్ గౌడ్ తండ్రి గుని చెన్నయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతయ్యనెహ్రూ నాయక్, మహేష్, శివ,భాస్కర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారి మరమ్మత్తు పనులను పరిశీలించిన

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 08 (జనంసాక్షి):** గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ లోని వీరభద్ర కాలనీ ముఖ ద్వారం వద్ద 1200 ఎంఎం భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పగిలి రోడ్డు కుంగిపోయిందని సమాచారం రావడంతో హుటా హుటిన ఘటన స్థలాన్ని స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పోలీస్, జలమండలి, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు విస్తరణ పనులు నిలకడగా జరుగుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్లకి ఆనుకొని ఉన్నటువంటి కాలనీలకు కనెక్టివిటీ వద్ద బీటీ రోడ్ నిర్మాణం చేయకపో వడంతో అనునిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని వారు తెలిపారు.



జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అధికారు లపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సర్వీస్ రోడ్లకు ఆనుకొని ఉన్న కాలనీల ఎంట్రన్స్ వద్ద బీటీ రోడ్ల కనెక్టివిటీ నిర్మాణం చేపట్టా లని వారు అధికారులకు తెలిపారు. వర్షకా లంలో జిహెచ్ఎంసి, జలమండలి, పోలీస్ శాఖ, హైడ్రా, విద్యుత్ శాఖ, అధి కారులు అప్రమత్తంగా ఉండాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర వాతావరణ శాఖ సూచన మేరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న సమయంలో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, వరద నీటి కాలువలు, విద్యుత్ స్తంభాల వద్ద తగు చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. వర్షాలు పడినప్పుడల్లా అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస కుమార్, ట్రాఫిక్ సీఐలు గట్టు మల్లు, శ్రీనివాస్, జాతీయ రహదారుల హయత్ నగర్‌డి ఈ బాలు నాయక్, జలమండలి మేనేజర్ రాజు, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

- ధనవంతులను కొట్టి లేనివాళ్లకు పెట్టిన పరాక్రమవంతుడు పండుగ సాయన్న



**వికారాబాద్ ఆగస్టు 8,(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకవాణి పాఠశాల ఆవరణలో పండుగ సాయన్న జయంతి వేడుకలను నియోజ కవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిఆర్ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్య క్షులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆనాటి రోజుల్లో దోపిడి వ్యవస్థ పై తిరగబడి ధనవంతు లను కొట్టి లేని వాడికి పెట్టి పేద వాడి ఇంట్లో పండగ జరిపించిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, వారు చూపించిన తెగువను ముందు తరాలకు తెలియజేయాలని, తెలంగాణ ప్రాంతంలో ఆనాడు వెట్టిచాకిరి, దోపిడీ, పెత్తందారులు స్వైర విహారం చేసేవారని దొరల ఆధిప త్యానికి అడ్డు లేకుండా ఉండేదని భూస్వాముల దగ్గర వంగి వంగి నడవాల్సి వచ్చేదని ఎదురు తిరిగి మాట్లాడే వారే లేని సమయంలో అట్టి పరిస్థి తిలను చూసి పండగ సాయన్న ఉద్యమాలకు ఊపిరి పోస్తూ తిరగబడి ధనవంతులను భూస్వాములను కొట్టి పేదలకు పెట్టమన్న ఒక సూత్రం ద్వారా అధిపతి శక్తులపై యుద్ధం చేయటం పండగ సాయన్న అభిమతమని యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్య పరచి. ప్రజాక్షేత్రంలో ఆయుధం పట్టుకున్నాడు సాహసవంతుడు ధైర్య సిలి, పండుగ సాయన్న పరిణతికి చెందిన బహుజన వీరుడు జ్ఞానపదుడన్నారు, వికారాబాద్ ప్రాంతంలో కూడా పండుగ సాయన్న బంధువులు నేటికీ ఉన్నారని, నాడు నిజాం నిరంకుశ దొరలకు వ్యతి రేకంగా పోరాడిన పండుగ సాయన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకొని బీసీ కులాల్లో మెజారిటీగా ఉన్న ముదిరాజుల అభివృద్ధికి కృషి చేసే విధంగా కార్యచరణతో ముందుకు సాగుదాం అన్నారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కల్కోడ నర్సిములు, నియోజ కవర్గ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బిఆర్ శేఖర్, జి లక్ష్మణ్ రావు, లక్ష్మణ్, ఆర్ మల్లేశం, వివేకవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, రంగ రాజు, వెంకటేష్, నర్సిములు, ఊరడి మల్లేష్, రాముముదిరాజ్ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి

- సిపిఐ నాయకులు ఉమామహేష్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8 (జనంసాక్షి):** విద్యుత్ అధికారులు ప్రజల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్యాన్ని వీడాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట సబ్ స్టేషన్ లో సిపిఐ నాయకులతో కలిసి ఉద్యోగుల తీరు నిరసిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట సబ్టేషన్ పరిధిలోని రింగుబస్తీ , సీసాల బస్తి ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు సబ్టేషన్ సిబ్బందికి కంప్లైంట్ చేసిన స్పందించకపోవడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారితో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 సమయానికి అధికారులు సిబ్బంది ఎవరు ఆఫీస్ కి రాకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి ఉదాహరణగా పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, మండల కౌన్సిల్ సభ్యులు బాబు, ఇమామ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి

- కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని ఉపయోగించుకోవాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి అన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ ,బేకరీ గడ్డకు చెందిన ప్రభు లింగం కుమార్తె సంగీతకు కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫార్, కలీం, ఆసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమం



**బొంరాస్ పేట,ఆగస్టు 8(జనంసాక్షి):** బొంరాస్ పేట, దుద్యాల మండల కేంద్రాల్లో శుక్రవారం రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొంరాస్ పేటలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న గొప్ప మానవతా వాది, వీరుడని,పేదల ఆకలి తీర్చిన దేవుడు,ఆప్తుడు,యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కోట్ల యాదగిరి,తిరుపతయ్య,మడిగే శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెబీ ఆధ్వర్యంలో 'మెగారిసా' అవగాహన సెమినార్

**ఖైరతాబాద్, ఆగస్ట్ 08 (జనంసాక్షి) :** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) మార్కె ట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2, టైర్-3 నగరాల్లో పెట్టుబడిదారుల విద్య, అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాం తీయ పెట్టుబడిదారుల సెమినార్ల'ను ఆవిష్కరించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ), నేష నల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్(ఎన్ఎస్‌డిఎల్) (లీడ్ఎంఐఐ) భాగస్వామ్యంతో సెక్యూరి టీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) శుక్రవారం విశాఖపట్నంలో 'స్మార్ట్ పెట్టుబడి-సుర క్షితమైన భవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగారిసా(రీజినల్ఇన్వెస్టర్‌సెమినార్‌ఫర్అవేర్నెస్) ను విజయవంతంగా నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్టర్ సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.రామ్ మోహన్ రావు, సెబీ చీఫ్ జనరల్ మేనేజర్ దీప్తి అగర్వాల్, గౌరవ అతిథిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎంఎన్.హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, విశా ఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్ పాల్గొన్నారు. 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులు హాజరయ్యారు. ఇందులో 70 శాతం మంది మహిళలు పాల్గొని ప్రసం గించారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, ఆగస్టు8 (జనంసాక్షి):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ షిరిడి నగర్‌లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపుకు గురైన కాలనీలను కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. ముంపునకు గురైన ప్రాంతాలలో మట్టి, మురుగు నీటిని తొలగించి అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, ఉమేష్ సింగ్,బాబు సత్యనారాయణ, గుండా నిరంజన్, సత్యమూర్తి, బ్రహ్మయ్య, రాము, రామకృష్ణ, అరుణ్, సయ్యద్ మబ్బు,యాదగిరి, బాల్ రాజ్ యాదవ్, నహీం బాయ్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్ట్ కాలనీ ముఖ ద్వారా శంకుస్థాపనలో పాల్గొన్న

- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 08 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ముఖద్వారా శంకుస్థాపనలో కార్యక్రమంలో ముఖ్య అతి థిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భారస పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రెసోనెన్స్, టాగ్‌హైవ్ 'రెసో-స్మార్ట్' ప్రారంభం

- స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ లక్ష్యం
- ఇరవై వేల మంది విద్యార్థులకు లబ్ధి



**హైదరాబాద్, ఆగస్టు 08 (జనంసాక్షి):** జేఈఈ, నీట్ కోచింగ్‌లో అగ్రగామి రెసో నెన్స్, శామ్‌సంగ్ మద్దతు ఉన్న ఎడ్‌టెక్ కంపెనీ టాగ్‌హైవ్ తో కలిసి స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ కోసం 'రెసో – స్మార్ట్'ను ప్రారంభించింది. ఇది కృత్రిమ మేధ ఆధారిత లెర్నింగ్ ప్రోగ్రాం. ఈ మేరకు సోమాజీగూడలోని హోటల్ మెర్క్యూరీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ఇది ఒక ముందడుగు అన్నారు. కృత్రిమ మేధ తరగతి గదుల్లో నేర్పే విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇరవై వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుందన్నారు. విద్యారంగంలో సాంకేతిక విప్లవం అనవచ్చున్నారు. 'రెసో-స్మార్ట్' కేవలం సాంకేతికత మాత్రమే కాదని, ఇది విద్యార్థుల అధ్యయన విధానంలో ఒక సంపూర్ణ మార్పునకు నాంది అన్నారు. ప్రతి తంగతి గదిలో అడాప్టివ్ లెర్నిం గ్‌ను తీసుకురావడానికి రూపొందించామ న్నారు. ఇది రెసోనెన్స్ విద్యా నైపుణ్యం, టాగ్‌హైవ్ కృత్రిమ మేధ సాంకేతికతతో విద్యార్థులకు అనుకూలంగా డేటా ఆధారిత విద్యా వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. ఇది కంటెంట్‌ను సమగ్రంగా అందిస్తుందన్నారు. సమయాన్ని సమర్థవంతంగా వినియోగిం చేందుకు దోహదం చేస్తుందన్నారు.

మొదటగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని మా క్యాంపస్‌ల అన్నింటిలో అమలు చేయ నున్నామని చెప్పా రు.ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తస్తా మన్నా రు.ఇది ఉపాధ్యాయులకు విద్యార్థుల సామ ర్థ్యాన్ని వెలికి తీసేందుకు తోడ్పడు తుందని తెలిపారు.

## బీహార్‌లో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

- బిజెపి సంఘంగా మారిపోయిన కేంద్ర ఎలక్షన్ కమిషన్
- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**హయత్ నగర్, ఆగస్టు 08 (జనంసాక్షి):** ఎల్బీనగర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరైనారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలలో మైనార్టీ దళితుల ఓట్లను బిజెపితో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై తొలగించడం దుర్మార్గ అని వారు అన్నారు. బీహార్ లో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని, బిజెపి సంఘంగా మారిపోయిన కేంద్ర ఎలక్షన్ కమిషన్ పై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. బీహార్ లో బిజెపిని గెలిపించడం కోసం 64 లక్షల ఓట్లను తొలగించిన కేంద్ర ఎన్నికల కమిషన్ కు వ్యతిరేకంగా రాస్తారోకో నిరసన కార్యక్రమం చేయవలసి వచ్చిందని వారు అన్నారు. మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజా హక్కులను కూని చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తెలిసినా బిజెపి మోడీకి అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగ ఉన్న ప్రజల ఓట్లను తొలగించడం జరిగిం దని వారు అన్నారు.దీనిని బట్టి చూస్తుంటే అధికారం తప్ప ప్రజాస్వా మ్యం అంటే బిజెపికి నచ్చడం లేదు, ఎన్ని అడ్డదారులైన తొక్కి అధికారంలోకి రావాలనే ప్రయత్నాలు తప్ప ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలనే చిత్తశుద్ధి బీజేపీకి లేదని వారు ఎద్దేవా చేశారు.ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి రావడం జరిగిందని వారు అన్నారు. స్వతంత్రంగా పని చేయాల్సిన కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి అనుబంధ సంఘంగా మారిపోయిందని వారు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తే మను స్మృతిని రాజ్యాంగంగా భావిస్తున్న బిజెపి ఓటు హక్కును రద్దు చేస్తుందని వారు పేర్కొన్నారు.ఇదే వైఖరి కొనసాగుతే భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇలాంటి నీచమైన పనులు చేయడానికి అవకాశాలు ఉన్నాయని, బీహార్‌లో అనుసరించిన పద్ధతినే భవిష్యత్తులో తెలంగాణలో కూడా అమలు జరిపే అవకాశాలు మెండుగా ఉన్నాయని వారు అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనను విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ బిజెపి కమిషన్ కాకుండా భారత దేశ ప్రజల కమిషన్‌గా ఉండాలని, లేకుంటే బిజెపికి ఎన్నికల కమిషన్‌కు రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ సభ్యులు పొట్టేపాకు రామస్వామి, మంతాని యాదయ్య, భూషరాజు కాశయ్య, బి పురుషోత్తంచారి, దండు రాధ, పి లక్ష్మయ్య, కుంటి గొల్ల రాములు, రాధమ్మ, గంగమ్మ, కుక్క మూడు వెంకటయ్య, ఎన్ లక్ష్మణ్, ఇద్దయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మైనంపల్లి

**మల్కాజిగిరి, ఆగస్టు8 (జనంసాక్షి) :** ఆనంద్ బాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ ఈవో రవీంద్రారెడ్డి ఆయనకు శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, గుండా నిరంజన్, సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, ఉమేష్ సింగ్, సంతోష్ రాందాస్, బాబు సత్యనారాయణ, ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సానాది శంకర్ కుమార్, గణేష్ సురేష్, సింగ్, చారి, ఇస్తారీ, దేవేందర్, బ్రహ్మయ్య, బాలరాజు యాదవ్, యాదగిరి, రాము పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఒక్కరు సిరిసం పదలతో తులతూగాలి.

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్

### పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు అగస్టు 8(జనంసాక్షి):** శ్రీ వరలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సిరిసంపదలతో తులతూగాలని శుక్రవారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్ నివాసంలో శ్రీ వరలక్ష్మి వ్రత పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించుకున్న వరలక్ష్మి ఆధ్యాత్మిక కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శిం చికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు ,డాక్టర్ సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ కేశవ్ రావు, కోర్వార్ నగేష్,మల్కాపూర్ జనార్దన్ రెడ్డి, భగవాన్ తదితరులు ఉన్నారు.

## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి




**తాండూరు అగస్టు 8(జనంసాక్షి):** ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పెద్దేముల్ మరియు కోటిపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సొంతం చేసుకుంటుం దన్నారు. గ్యారెంటీల పేరుతో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారు.మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన దిమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులు వస్తే ప్రజలే వారిని నిలదీసి తగిన బుద్ధి చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేష్, గోపాల్ రెడ్డి, మహేందర్, అంజయ్య, జనార్దన్ రెడ్డి రాములు, నరేష్ రెడ్డి, సిబ్లీ, శ్రావణ, మండల పార్టీ సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్,ఆగస్టు8(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలో గురువారం కురిసిన భారీ వర్షాలతో ప్రహరీ కూలిన ప్రాంతాలను మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ రెడ్డి పర్యటించారు. శుక్రవారం ఆయన చిత్రపురి కాలనీలోని కైరోస్ స్కూల్ పక్కన ఉన్న ప్రహరీ కూలిపోయింది. ఈ ఘటనలో వీధి వ్యాపారులకు నష్టం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆయన సంఘటనా స్థలాన్ని సందర్శించి మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. వాతావరణ శాఖ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు రోజులు ఓ మోస్తారు వర్షం కురిసే కురిసే అవకాశం తో ప్రజలం దరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్, గంగాధర్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

- కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్



**యాచారం ,ఆగస్టు 8 (జనంసాక్షి):** యాచారం మండలం చింతుళ్ళ, ధరన్నగూడ గ్రామాలలో బూత్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని లోకల్ బాడీలు లేక కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోయి గ్రామాల్లో పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి సర్పంచ్ లను, బిజెపి ఎంపీటీసీ జడ్పీటీసీ లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, నాగిని కుమార్, పాల్గొన్నారు.

# రైతన్నకు యూరియా కష్టాలు అదును చూసుకొని ఎక్కువ ధరకు విక్రయిస్తున్న డీలర్లు

**మర్పల్లి ఆగస్టు 8 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో యూరియా ఎరువులు సమయానికి దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న సకాలంలో వర్షాలు కురువక రైతులు ఇబ్బంది పడ్డారు. తీరా వర్షాలు పడ్డాక వేసిన పంట పండాలంటే యూరియా, డిఏపి ఎరువులు సకాలంలో తప్పనిసరిగా వేయవలసి ఉంటుంది. కానీ సమయానికి ఎరువులు దొరకక రైతులు మాత్రం చాలా కష్టాలు పడుతున్నారు. శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలోని ఆగ్రోస్ డీలర్ వద్ద ఒక యూరియా బస్తా 300/- రూపాయలకు విక్రయిస్తున్నారు. ఒక బస్తా ఆటోలో వేయాలంటే అమాలికి 10 రూపాయలు ఇవ్వాలి. రైతులకు మాత్రం ఒక బస్తా కొనుగోలు చేయడానికి 310/- పడుతుంది. గత వారం 15 రోజుల నుండి యూరియా దొరకక మండల రైతులు సహకార సంఘం, ఆగ్రోస్, ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద పడియాపులు పడుతున్నారు. ఏ సమయానికి వచ్చి ఎరువులు ఇస్తారని రైతులు మాత్రం ఉదయం నుంచే అడిగాపులు పడుతున్నారు. కానీ వారు మాత్రం ఆధార్ కార్డు పట్టేదార పాసుబుక్కు జిరాక్స్ తీసుకొని ఒక బస్తా లేదా రెండు బస్తాలు మాత్రమే రైతులకు ఇస్తున్నారు. అది ఏం మాత్రం సరిపోక ప్రతిరోజు ఎక్కడ యూరియా దొరుకుతుందోనని దుకాణంల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం మాత్రం ఎక్కడ యూరియా కొరత లేదని చెప్పుతున్న, మార్కెట్లో రైతులకు సరిపడా



యూరియా దొరకక కష్టాలు పడుతున్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో 1 యూరియా బస్తా 270/- రూపాయలు అమ్ముతున్న, వారి వద్ద అయిపోయాక అదును చూసుకొని ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద 300/- ఒక బస్తాను విక్రయిస్తున్నారు. ఇకనైనా మార్కెట్లో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని, అదనంగా విక్రయించకుండా మార్కెట్ ధర ప్రకారమే ఒక యూరియా బస్తాను విక్రయించాలని రైతులు కోరుతున్నారు.

# మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులదే

**రాజేంద్రనగర్,ఆగస్టు8(జనంసాక్షి):** ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కకు నీరు పోసి పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు ప్రకాష్ గౌడ్ కోరారు . మీరు నాటే చిన్న మొక్కనే రేపటికి మహా వృక్షమై సమాజానికి ఫలాలను, ఆక్సిన్ను అందిస్తుందన్న సత్యాన్ని విద్యార్థులంతా గ్రహించాలని చెప్పారు. శుక్రవారం కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలో గల ఆదిత్య హైస్కూల్లో నిర్వహించిన 'వన మహోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేది పచ్చదనమే అన్నారు. అడవులు వృద్ధి చెందింతే ప్రకృతి రమణీయత ఉట్టి పడుతుందని, బస్తీలు, కాలనీలో చెట్లు పెరిగితే వాయు కాలుష్యాల భారీ నుంచి మనిషిని రక్షింస్తుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం ఏలా చేస్తారో నాటి మొక్కకు కూడా రెండు పూటల నీటి అందించాలని చెప్పారు. మీరు నీళ్లు సేవిస్తారు కాదా..? మరి మొక్కకు మీ వంతుగా ప్రతి రోజు నీళ్లు పోస్తారా..? అని ఆయన విద్యార్థులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



పాఠశాల చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్, కరస్పాండెంట్ సంకూరి జయప్రకాష్, డైరెక్టర్లు అనితా రామకృష్ణ, వి. శిరీష, ప్రిన్సిపల్ ఎనగాండ్ల కృష్ణారెడ్డి తో కలసి స్కూల్ ఆవరణలో మొక్కలునాటారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రాంతాల పెద్దలు ఎద్దుల మాదవ రెడ్డి, సుధాకర్ గౌడ్, కళ్లెం అంజయ్య, ఎస్. స్వామి గౌడ్, అంజనీగౌడ్, మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనంజయ్, బిఆర్ఎస్ నాయకుడు కొంపల్లి జగదీష్, స్థానికులు పాల్గొన్నారు.

# రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025

## కీర్తిలాల్స్‌కి ప్రత్యేక అవార్డ్ వరించింది




**ఖైరతాబాద్ , ఆగస్టు 08 (జనంసాక్షి):** ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్ కి రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో ప్రత్యేక అవార్డ్ లభించింది. ఈ మేరకు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంవత్సరపు సహజ వజ్ర చెవిపోగులు (నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్) అవార్డును అతిథులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ అందుకున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత దేశం యొక్క ప్రధాన ఆభరణాల బ్రాండ్స్ గా కీర్తిలాల్స్ కి జరిగిన సత్కారం అన్నారు.ఈ గుర్తింపు ఆభరణాల హస్తకళ, ఆవిష్కరణలలో రాణించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. కీర్తిలాల్స్అభిరుచి మరియు హస్తకళకు గుర్తింపు పొందడం ఈ అవార్డు తో తమ బృందం యొక్క కృషి దూర దృష్టికి నిదర్శనం అని, తమకస్ట మర్లు ఇష్టపడే ,విశ్వసించే సున్నితమైన ఆభరణాలను సృష్టించడం కొనసాగించడానికి తాము పున రంకిత మవుతామని చెప్పారు. ఈ రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆభరణాల పరిశ్రమ నాయకులు, డిజైనర్లు చేతివృత్తుల పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**కొడంగల్, ఆగస్టు 08 (జనంసాక్షి):** ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతిని కొడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కొడంగల్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూర వెంకటయ్య ముదిరాజ్, అడ్వకేట్ వెంకటయ్య ముదిరాజ్, కోట్ల హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న సమాజానికి చేసిన అమూల్యమైన సేవలను గుర్తించి, ఆయన జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు.యావత్ తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తలారి శేఖర్, డీ.బుగ్గప్ప, అంజి, పెంటప్ప పాల్గొన్నారు.

## అమ్మ అనుగ్రహంతో

# ప్రతీఇంటా సిరిసంపదలు కలగాలి

- ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు అగస్టు 8(జనంసాక్షి):** అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట సిరిసంపదలు కలగాలని ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రావణ శుక్రవారం సందర్భంగాతన నివాసంలో అంగరంగ వైభవంగా వరలక్ష్మి ఆధ్యా త్మిక కార్యక్రమం నిర్వహించారు. వరలక్ష్మి పూజలో ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కుం కుమార్చన గావించారు. అర్చకులు సుమన్ వేద మంత్రోచ్ఛంణాల మధ్య వరలక్ష్మి వ్రతం చేశారు. ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో ప్రతీఇంటా సిరిసంపదలు కలగాలని భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలో కుటుంబసభ్యులు, ఉన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

- పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి
- ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి



**మర్పల్లి ఆగస్టు 8 (జనంసాక్షి):** నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి బహుజన రాజ్యం స్థాపించిన మహోన్నత వ్యక్తి పండగల సాయన్న అని ముదిరాజ్ సంఘం నాయకులు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పండుగల సాయన్న జయంతిని ఘనంగానిర్వహించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండుగ సాయన్న కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం ముదిరాజ్ సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో

# ఘనంగా తిరుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- కేక్ కట్ చేసి సంబరాల్లో మునిగిన పార్టీ శ్రేణులు



**బొంరాస్ పేట, ఆగస్టు 8 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని భూలక్ష్మ మ్మ చౌరస్తాలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధిహామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్ రెడ్డి, నాయకులు రాంరెడ్డి,వెంకట్ రాములు గౌడ్,అంజిల్ రెడ్డి,నరసింహనాయుడు, మల్లేష్, దేశ్య నాయక్, కిష్టప్ప,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.దుద్యాల మండల కేంద్రంతో పాటు హకీంపేట్ ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా ని ర్వహించి కేక్ కట్ చేశారు.హకీంపేటలో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు, నూతన రేషన్ కార్డులను అంద జేశారు.దుద్యాల మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ హైదరాబాదులోని అయ్యప్ప సేవా సమితి అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.